ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22.01.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బేటి బచావో బేటి పడావో ఉద్యమం బాలికలకు విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్య కార్యక్రమంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. భారత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ గత రాత్రి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.
3. ఉత్తర కర్ణాటక జిల్లాలోని యల్లాపూర్ తాలుకా అరబైల్ ఘాట్ సమీపంలో ఈ ఉదయం కూరగాయల ట్రక్కు గోతిలో బోల్తా పడ్డ సంఘటనలో 10 మంది మరణించారు. 16 మంది గాయపడ్డారు.
4. వాయువ్య తుర్కియేలోని ఒక స్కీ రిసార్ట్ లో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 76 మంది మరణించగా, 51 మంది గాయపడ్డారు.

**PM-BETI BACHAO BETI PADHAO**

బేటి బచావో – బేటి పడావో ఉద్యమం పదేళ్లు గడిచిన సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈ ఉద్యమం పరివర్తనాత్మక, ప్రజా సాధికారిత, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్య కార్యక్రమంగా మారిందని చెప్పారు. లింగ వివక్ష లేని సాధనం అయిందని, బాలికలు తమ కలలను సాకారం చేసుకోవడానికి విద్యా అవకాశాలు అందుబాటులోకి తెస్తూ సరైన వాతావరణం సృష్టించిందని తెలిపారు.

NSD

**JAISHANKAR-MEETING**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ గత రాత్రి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విస్తృత ద్వైపాక్షిక సంబంధాలపై తాము సమీక్షించామని, జాతీయ, అంతర్జాతీయ విస్తృత అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని తెలిపారు. వాషింగ్టన్ డిసి లో గత రాత్రి క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి డాక్టర్ జైశంకర్ హాజరయ్యారు. ట్రంప్ ప్రభుత్వం ప్రారంభమైన వెంటనే ఈ సమావేశం జరిగిందని జైశంకర్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. సభ్య దేశాల విదేశాంగ విధానం ప్రాధాన్యాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. స్వేచ్ఛా, సరళీకృత, సుస్థిర, సౌభాగ్య దాయక భారత పసిఫిక్ ప్రాంతం కోసం వివిధ ధృక్కోణాలపై నాయకులు చర్చించారన్నారు.

NSD

**VAISHNAW-DAVOS**

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు దావోస్ లో స్విట్జర్లాండ్ ఫెడరల్ రైల్వే ప్రతినిధి బృందంతో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో భద్రతా సాంకేతికతలు, నిర్వహణ పద్ధతులపై సవివరంగా చర్చించారు. అంతకుముందు సెయింట్ మార్గరేటన్ లో రైల్ కోచ్ తయారీ ప్లాంట్ ను వైష్ణవ్ సందర్శించారు.

NSD

## PASWAN-DAVOS

శీతల పానీయాల కంపెనీ AB ఇన్‌బెవ్ మన దేశంలోని వివిధ ప్రాంతాలలో 250 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని, ఇది రెండు నుండి మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ తెలిపారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా పాస్వాన్ ఈ కంపెనీతో ఒక సమావేశం నిర్వహించారు. భారతదేశ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ రంగం లో ఇది మరో చారిత్రాత్మక ముందడుగు అని , ఆయన అన్నారు. ఉపాధి, ఉద్యోగ కల్పన, ఆర్థిక పురోగతిపై కొత్త

అధ్యాయం ప్రారంభం కానుందని అన్నారు. ప్రధానమంత్రి ప్రభుత్వ విధానాల గురించి చాలా స్పష్టంగా ఉన్నారని, అందుకే సింగిల్ విండో క్లియరెన్స్, వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తున్నారని, ఇది పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తోందని పాశ్వాన్ తెలిపారు.

NSD

## REV.KARNATAKA ACCIDENT

ఉత్తర కర్ణాటక జిల్లాలోని యల్లాపూర్ తాలుకా అరబైల్ ఘాట్ సమీపంలో ఈ ఉదయం కూరగాయల ట్రక్కు గోతిలో బోల్తా పడడంతో సంఘటనా స్థలంలో 9 మంది మరణించగా, ఒక్కరు ఆసుపత్రిలో మరణించారు. 16 మంది గాయపడ్డారు. ట్రక్కులో ఉన్న వారు హావేరి జిల్లా సవనూరు నుంచి కుంట లోని వారాంతపు కూరాగయాల మార్కెట్‌కు వెళ్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది . మృతులంతా నవనూరుకు చెందినవారు. గాయపడ్డ వారిని కర్ణాటక మెడికల్ కళాశాలకు తరలించారు.

NSD

**WORLD BANK**

జమ్మూ కాశ్మీర్‌లోని రెండు జల విద్యుత్ ప్రాజెక్టులపై, భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న విభేదాలు తప్పో ఒప్పో తేల్చే అధికారం సింధు జల ఒప్పందం ప్రకారం తమకు ఉందని ప్రపంచ బ్యాంకు నియమించిన తటస్థ నిపుణుడు ప్రకటించారు. రెండు జల విద్యుత్ ప్రాజెక్టుల డిజైన్ల పై పాకిస్తాన్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవడానికి గాను మధ్యవర్తిత్వ న్యాయస్థా నం ఏర్పాటుకు అవకాశం కల్పించాలన్న పాకిస్తాన్ అభ్యర్థనను తటస్థ నిపుణుడు తిరస్కరించారు. కిషెన్‌గంగా, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టులపై ఉన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవడానికి భారతదేశం తటస్థ నిపుణుడిని నియమించాలని కోరింది. జమ్మూ కాశ్మీర్‌లోని కిషెన్‌గంగా , రాట్లే జల విద్యుత్ ప్లాంట్లకు సంబంధించిన ఈ తేడాలను నిర్ణయించే అధికారం సింధు జల ఒప్పందం ప్రకారం తటస్థ నిపుణుడికి మాత్రమే ఉందని భారతదేశం స్థిరమైన వైఖరితో ఉందని

విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PM - DELHI BJP WORKERS**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది. మేరా బూత్ సబ్ సే మజ్ బూత్ కార్యక్రమం కింద ఈ మధ్యాహ్నం నమో యాప్ ద్వారా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడతారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొంటారు. కాగా, సదర్ బజార్ అసెంబ్లీ నియోజకవర్గం ఇందర్ లోక్ ప్రాంతంలో జరిగే బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి ప్రసంగిస్తారు.

NSD

**DAY TURKIYE-FIRE**

వాయువ్య తుర్కియేలో ఒక స్కీ రిసార్ట్‌లోని ఒక హోటల్‌లో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 76 మంది మరణించగా , 51 మంది గాయపడ్డారు. అధికారులు హోటల్ నుండి సుమారు 230 మంది అతిథులను బయటికి త రలించారు. కర్తాల్కాయ పర్వత శిఖర రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టారెంట్‌లో ఈ తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయని టర్కీ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి అలీ యెర్లికాయ తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ఇతర హోటళ్లను ఖాళీ చేయించామని, అతిథులను ఆ ప్రాంతంలోని ఇతర వసతి గృహాలకు తరలించామని తెలియజేశారు.

NSD

**BHARAT MOBILITY EXPO**

దేశ రాజధాని ఢిల్లీ లో అధునాతన వాహనాలను తిలకించడానికి దేశవ్యాప్తంగా వాహన

ప్రియులు భారత్ మండపంలో  జరుగుతున్న  భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో-2025కి పెద్ద సంఖ్యలో  తరలివస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ , వింటేజ్ కార్లు సందర్శకుల   ను ఆకర్షి స్తున్నాయి. బైక్‌లు, స్కూటీలు, డెలివరీ వాహనాలు వంటి ద్విచక్ర వాహనాలు , మూడు చక్రాల వాహనాలు కూడా ప్రజలను ఆకర్షిస్తున్నా యి. త్వరలో ప్రారంభించబడే వాహనాలను కూడా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్   పోలో ప్రదర్శి స్తున్నారు. ఎగ్జిబిషన్‌లోని కొంతమంది సందర్శకులతో ఆకాశవాణి   వార్తా ప్రతినిధి ముచ్చటించి వారి        ఎగ్జిబిషన్,   గురించి న అ నుభవాలను పంచుకున్నారు.

బైట్స్

ఈరోజుతో ఎగ్జిబిషన్  ముగుస్తుంది. సందర్శకులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రిజిస్ట్రేషన్‌తో సందర్శించవచ్చు.

NSD

**CRICKET- INDIA - T20**

ఐదు మ్యాచ్‌ల టి-20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈ రోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే తొలి మ్యాచ్ లో భారత్,          ఇంగ్లాండ్‌తో   ఆడుతుంది. ఈ     మ్యాచ్   రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది.  ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ఓటమి తర్వాత      , ఇంగ్లాండ్‌తో జరిగే  ఈ సిరీస్   పై భారత్  దృష్టి సారించింది.  వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు    సీనియర్ బౌలర్ మహమ్మద్ షమీ    రాకతో  మరింత బలపడిం ది. షమీ చివరిసారిగా 2023 నవంబర్‌లో ఆస్ట్రేలియాతో  జరిగిన వన్డే  ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆడా  రు. ఈనెల  25న చెన్నై లో ,  28న రాజ్‌కోట్ లో, 31న పుణె లో, ఫిబ్రవరి 2న చివరి మ్యాచ్  ముంబైలో జరుగుతాయి. అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది.

NSD

**EVE. IMD WEATHER**

రానున్న రెండు, మూడు రోజుల పాటు దేశంలోని ఉత్తర , తూర్పు ప్రాంతాలలో దట్టమైన అతి దట్టమైన పొగ మంచు అలముకుంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు ఉత్తరప్రదేశ్లో ఈరోజు అక్కడక్కడ అతి దట్టమైన పొగ మంచు ఆలుముకుంటుందని ఆ శాఖ పేర్కొంది. బీహార్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జార్ఖండ్, ఒడిశా, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర లోని కొన్ని ప్రాంతాలలో రాత్రి, ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

NSD

**SB DP-I 22.01.2025**

**PM-BETI BACHAO BETI PADHAO**

On completing 10 years of the Beti Bachao Beti Padhao movement, Prime Minister Narendra Modi said that the movement has become a transformative, people-powered initiative and drawn participation from people across all walks of life. In a social media post, Mr Modi said, it has been instrumental in overcoming gender biases and created the right environment to ensure that the girl child has access to education and opportunities to achieve her dreams.

**SAKLEN/0950 HRS**

**SHUKLA MP-I 22.01.2025**

**JAISHANKAR-MEETING**

External Affairs Minister Dr S Jaishankar had a bilateral meeting with secretary of state of the US Marco Rubio last night. In a social media post, Dr Jaishankar said that the both leaders have reviewed their extensive bilateral partnership and also exchanged views on a wide range of regional and global issues. Dr Jaishankar also attended the meeting of Quad foreign ministers in Washington DC last night. In a post on his social media account, the Minister said that the meeting took place within the inauguration of the Trump Administration. He said this underlines the

priority it has in the foreign policy of its member states. Dr Jaishankar said that the leaders discussed different dimensions of ensuring a free, open, stable and prosperous Indo-Pacific region. The Minister said that they agreed on the importance of thinking bigger, deepening the agenda and intensifying collaboration. He added, the meeting sends a clear message that in an uncertain and volatile world, the Quad will continue to be a force for global good.

**SAKLEN/0720**

**SB DP-I 22.01.2025**

**VAISHNAW-DAVOS**

Union Railways Minister Ashiwini Vaishnaw today met Swiss Federal Railways delegation in Davos. During the meeting they had a detailed discussion on safety technologies and maintenance practices. Earlier Mr Vaishnaw visited rail coach manufacturing plant of Stadler Rail at St. Margrethen, Switzerland.

**saklen/1002 HRS**

**SB DP-I 22.01.2025**

**PASWAN-DAVOS**

Food Processing Industries Minister Chirag Paswan said that beverage company AB InBev has announced an investment of 250 million dollars in various parts of India which will be completed in two to three years. Mr Paswan held a meeting with the company on the sidelines of the World Economic Forum annual meeting in Davos. He said it is another historic step in India's food processing industry and will write a new chapter on job creation and economic progress. The Minister said it symbolises growing opportunities and the confidence of global companies in India.

(BYTE : CHIRAG PASWAN)

https://x.com/iChiragPaswan/status/1881914862604866020

Mr. Paswan expressed happiness that the infrastructure that has been built over the years has further boosted the confidence of the global community to come and invest in India. Mr Paswan said, the Prime Minister is very clear about the policies, which is why single window clearance and ease of doing business is being provided, which encourages investors to come and invest. The Minister also discussed value-addition opportunities

in the food processing sector with the Chairman of CP Group Chris Soopakij Chearavanont. He also interacted with the Chief Operating Officer of Coca-Cola, Henrik Brown. Yesterday, Mr Paswan had inaugurated the India Pavilion in Davos.

**<><>ANUPAM/1154 HRS**

**SB:NIR DP-I 22.01.2025**

**REV.KARNATAKA ACCIDENT**

At least ten people were killed and 16 injured when the vehicle they were travelling in turned turtle near Arabail ghat in Yellapur taluk of Karnataka in Uttara Kannada district today. The truck loaded with vegetables and fruits fell into a roadside gorge leading to the death of nine people on the spot while one died at the hospital. The accident occurred early this morning today when the truck was transporting goods from Savanur in Haveri district to the weekly vegetable market in Kumta. All the dead were from Savanur. The injured were shifted to Karnataka Medical College in Hubballi.

**<><>Sudhindra, Bengaluru, Mail, 1126 Hrs**

**WORLD BANK**

The World Bank-appointed Neutral Expert has announced that it is competent to decide on the differences between India and Pakistan over two hydro-power projects in Jammu and Kashmir, under the Indus Water Treaty. The Neutral Expert has rejected Pakistan's plea to facilitate the establishment of a Court of Arbitration to consider its concerns about the designs of the two hydro-electric power projects. India had asked for the appointment of a Neutral Expert to consider concerns over the Kishenganga and Ratle hydroelectric projects. In a statement, the Neutral Expert said, after careful consideration and analysis, he found that he should proceed to render a decision on the merits of the Points of Difference.

Ministry of External Affairs (MEA) said it has been India's consistent and principled position that the Neutral Expert alone has the competence under Indus Water Treaty to decide these differences pertaining to the Kishenganga and Ratle hydroelectric power plants in J&K. In a statement, MEA said, the decision upholds and vindicates India's stand that all seven

questions that were referred to the Neutral Expert, in relation to the Kishenganga and Ratle hydroelectric projects.

**PM - DELHI BJP WORKERS**

Political parties have intensified their campaigning for Delhi Assembly Polls. Prime Minister and Senior BJP leader Narendra Modi will interact with party's booth level workers through the NaMo App today afternoon under the Mera Booth Sabse Majboot programme. Party MPs, MLAs, Councillors, Office Bearers will attend the event along with booth level workers. Senior Congress leader and Leader of Opposition in Lok Sabha Rahul Gandhi will address a public meeting in Inderlok area of Sadar Bazar Assembly constituency today.

**SB DP-II 22.01.2025**

**DAY TURKIYE-FIRE**

At least **76** people died, and **51** others were injured in a fire at a hotel at a ski resort in northwestern Türkiye yesterday. Authorities evacuated around 230 guests from the hotel. Turkish Interior Minister Ali Yerlikaya said the blaze broke out around 3:30 a.m. in the restaurant of the 12-storey Grand Kartal Hotel in the mountain-top resort of Kartalkaya. It was reported that other nearby hotels were evacuated as a precaution, with guests relocated to other accommodations in the area. Turkish Justice Minister Yilmaz Tunc has appointed six prosecutors to lead an investigation into the fire, the exact cause of which remains unclear. Nine people have been detained as part of an investigation into the fire. The hotel owner was among those detained for questioning in the probe.

**<><>NEELAM/NET/1118 HRS <><>**

**SHUKLA MP-I 22.01.2025**

**BHARAT MOBILITY EXPO**

In the national capital, vehicle lovers from all over the country are reaching in large numbers to the Bharat Mobility Global Expo-2025 at Bharat Mandapam, to explore newly launched and advanced vehicles. Electronics and vintage cars are the center of attraction among visitors. Two-wheelers and three-wheelers like Bikes, Scooty, and Delivery vehicles are also attracting people. Vehicles, which will be launched soon have also been displayed at the Bharat Mobility Global Expo. Akashvani News spoke

to some of the visitors at the exhibition, who shared their experiences about the exhibition and cars.

**[SB- VISITORS- ALL BYTES SENT TO GNR]**

Today is the last day of the exhibition. Visitors can visit from 10 am to 6 pm with registration.

**CB/RAHISUDDIEN/0415**

**SHUKLA MP-II 22.01.2025**

**CRICKET- INDIA - T20**

In Cricket, India is set to face England in the first of the five match T20I series at Eden Gardens in Kolkata this evening. The match will start at 7 pm IST. After the debacle in the Border-Gavaskar Trophy series loss in Australia, India has shifted its focus on the white-ball format, including five T20Is and three ODIs against England. The Suryakumar Yadav-led side will be bolstered with the return of pace veteran Mohammed Shami ahead of the all-important Champions Trophy, scheduled to start next month. Shami last played for India in the ODI World Cup final against Australia in November 2023. On the other hand, pacer Mark Wood will make his return to the team for the first time since August last year. The series will begin in Kolkata and then move to Chennai, Rajkot, Pune, and Mumbai for the remaining matches. The final T20I will take place in Mumbai on February 2. Following the T20I series, the teams will compete in a three-match ODI series starting February 6, which will give fans a peek into India’s preparation for the ICC Champions Trophy 2025.

**MAYUR/NET/0528**

**SANT EP-I 21.01.2025**

**EVE. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast dense to very dense fog conditions at isolated pockets of North and Eastern parts of the country for the next three to four days. According to IMD, dense to very dense fog conditions are very likely at isolated places in East Uttar Pradesh tomorrow. Dense fog conditions are expected at a few places over Bihar, West Uttar Pradesh, Rajasthan, West Bengal, Sikkim, Jharkhand, Odisha, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura during the night and morning hours. The weather department also predicted thunderstorms accompanied with lightning at isolated places over Himachal

Pradesh, Uttarakhand, Haryana-Chandigarh, West Uttar Pradesh tomorrow.

The IMD added that squally weather with wind speed of 35 kilometres per hour gusting to 55-65 kilometres per hour is likely to prevail over Comorin area adjoining gulf of Mannar and over west central and adjoining southwest Arabian sea along and off Somalia coast. Fishermen are advised not to venture into these areas.

**<><>PALLAVI/2010 HRS**